# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) మంగళవారం30 జులై2024 పేజీలు : 12

Digital Edition


## తెలంగాణలో రెండో విడత రుణమాఫీ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:




తెలంగాణలో రెండో విడత రుణమాఫీ ప్రక్రియ మంగళవారం ప్రారంభం కానుంది. అసెంబ్లీ ప్రాంగణం నుంచి సీఎం రేవంత్ రెడ్డి దీన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల హాజరు కానున్నారు. రెండో విడతలో లక్షన్నర వరకు రైతుల రుణాలు మాఫీ చేయనున్నారు. ఈ నగదును రైతుల రుణ ఖాతాల్లో జమచేస్తారు. జులై 19న తొలి విడత రుణమాఫీ చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం రూ. లక్ష వరకు ఉన్న రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో కొన్ని ఆధార్ నంబర్లు తప్పుగా ఉండటం, ఇతర సాంకేతిక కారణాల వల్ల కొందరికి పంపిణీ చేయడంలో ఇబ్బందులు తలెత్తాయి. రెండో విడత రుణమాఫీకి సంబంధించిన నిధులను సిద్ధం చేసిన ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా జమచేయనుంది. మొత్తం రుణమాఫీ ప్రక్రియను ఆగస్టు 15 లేదా ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## అసెంబ్లీలో వాడీ వేడి చర్చ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:




తెలంగాణ అసెంబ్లీలో విద్యుత్ అంశంపై వాడీ వేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మధ్య సవాల్, ప్రతిసవాళ్ల పర్వం చోటుచేసుకుంది. “జగదీశ్ రెడ్డి గతంలో పలు హత్య కేసుల్లో నిందితుడు. దొంగతనం కేసులోనూ ఆయన నిందితుడు. జగదీశ్వర్ రెడ్డిని ఏడాది పాటు నల్గొండ నుంచి బహిష్కరించారు” అని కోమటిరెడ్డివ్యాఖ్యానించగా.. జగదీశ్వర్ రెడ్డి స్పందించారు. “కోమటిరెడ్డి చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటీ నిజం కాదు.. నిరూపిస్తే సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి వెళ్లిపోతా. ఒకవేళ ఆరోపణలు నిరూపించకపోతే కోమటిరెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి” అని సవాల్ చేశారు. దీంతో జగదీశ్వర్ రెడ్డి సవాల్ని స్వీకరిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతి సవాల్ చేశారు. జగదీశ్వర్ రెడ్డిపై చేసిన ఆరోపణల్ని నిరూపిస్తానన్నారు. నిరూపించకపోతే తన మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు.

## జగన్ ను మ్యూజియంలో పెట్టాలి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



వైఎస్ జగన్పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి ధ్వజమెత్తారు. చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికి, ప్రజల తరఫున ప్రతి క్షణం ఆలోచించే వారికి మధ్య చాలా తేడా ఉంటుందని వైసీపీ చేసిన ట్వీట్పై షర్మిల స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.వైఎస్ జగన్పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలువైఎస్ షర్మిల మరోసారి ధ్వజమెత్తారు. చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికి, ప్రజల తరఫున ప్రతి క్షణం ఆలోచించే వారికి మధ్య చాలా తేడా ఉంటుందని వైసీపీ చేసిన ట్వీట్పై షర్మిల స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీకి వచ్చి నిలదీయండి అంటే నేను చంద్రబాబుకు కొమ్ముకాసినట్లు ఉందా అని మండిపడ్డారు. మీ మూర?త్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలని ఎద్దేవా చేశారు. అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే.. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుందని అన్నారు. అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనబడుతున్నాడని విమర్శించారు.మాటలు చూస్తే జగన్ మీద ద్వేషమే కనిపిస్తోంది తప్ప.. ప్రజా సమస్యలు ఎక్కడా కనిపించడం లేదని వైసీపీ చేసిన విమర్శలపైనా షర్మిల సీరియస్ అయ్యారు. సోషల్ మీడియాలో నన్ను కించపరిచేంత ద్వేషం మీకు ఉంది.. మాకు ద్వేషం లేదు. కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉందని స్పష్టం చేశారు. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా అని మండిపడ్డారు. తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకు ఉంది.. అది అధికార పార్టీనా.. లేక ప్రతిపక్షమా అన్నది ముఖ్యం కాదని స్పష్టం చేశారు.. జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు! కాబట్టే తప్పు అన్నాం! చట్ట సభను గౌరవించకపోవడం తప్పు! కాబట్టే రాజీనామా చేయమన్నాం! అని తెలిపారు.వైఎస్సార్ విగ్రహాలు కూల్చేస్తే తానే స్వయంగా అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను హెచ్చరించింది తానేనని షర్మిల గుర్తు చేశారు. అసలు మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే ఈరోజు వైఎస్సార్కు ఇంత అవమానం జరిగి ఉండేది కాదని అభిప్రాయపడ్డారు.

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా భరత్ భూషణ్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా భరత్ భూషణ్ ఎన్నికయ్యారు. ఇప్పటి వరకూ ఛాంబర్ అధ్యక్షుడిగా పని చేసిన దిల్ రాజు పదవీ కాలం ముగియడంతో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి ఠాగూర్ మధు, భరత్ భూషణ్ బరిలో దిగారు. ఉపాధ్యక్ష పదవికి అశోకుమార్, వైవీఎస్ చౌదరి మధ్య పోటీ జరిగింది. దాదాపు 46 మంది సభ్యులు ఓటింగ్లో పాల్గొన్నారు. అధ్యక్షుడిగా భరత్ భూషణ్, ఉపాధ్యక్షుడిగా అశోక్ కుమార్ గెలిచారు. ప్రొడ్యూసర్స్, ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, స్టూడియో సెక్టార్ లోని 46 మంది సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టగా అధ్యక్ష బరిలో ఉన్న భరత్ భూషణకు 29 ఓట్లు, ఠాగూర్ మధుకు 17 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్ష బరిలో ఉన్న అశోక్ కుమార్కు 28 ఓట్లు, వైవీఎస్ చౌదరికి 18 ఓట్లు వచ్చాయి.

## చివరి సెల్ఫీ ముగ్గురు గల్లంతు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



ఎంతో ఆహ్లాదంగా నీటిలో ఈత కొడుతూ ఉన్న ముగ్గురు యువకులకు.. ఆ నీరే యమపాశమైంది. చక్కగా ఈత కొట్టినంత సేపు బాగానే ఉంది చాపల కోసం అత్యాశపడిన ఆ ముగ్గురు యువకులు.. మరింత లోతులోకి వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. గల్లంతైన ఆ యువకుల కోసం అధికారులు గజ ఈతగాళ్లతో గాలిస్తున్నారు. కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలోని దువ్వూరు మండలం చల్లబసాయ పల్లె సమీపంలోని తెలుగుగంగ ప్రాజెక్టు అంతర్భాగమైన సబ్సిడీ రిజర్వాయర్లో ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. ఆదివారం కావడంతో ప్రొద్దుటూరు కు చెందిన ముగ్గురు యువకులు సరదాగా సబ్సిడీ రిజర్వాయిర్ వద్దకు వెళ్లారు.. ఈ సందర్భంగా ఈత కొడుతూ.. సెల్ఫీలు కూడా దిగారు. ఈత అనంతరం చేపల కోసం సబ్సిడీ రిజర్వాయిర్ లోకి దిగారు.. అంతే నీటి వొరవడి ఎక్కువగా ఉండటంతో గల్లంతయ్యారు.

## రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్




సీఎం చంద్రబాబు చేపట్టిన రెవెన్యూ సమీక్షలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజల పాసు పుస్తకాలపై తన బొమ్మల కోసం రూ.15 కోట్లు తగలేశారంటూ జగన్ ప్రభుత్వంపై చంద్రబాబు మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు, ప్రజల కోరిక మేరకు రాజముద్రతో కొత్త పాసు పుస్తకాలు ఇచ్చేందుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకోనుంది. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా ఏర్పాటు చేస్తుంది ప్రభుత్వం.మరోవైపు.. రీ సర్వే పేరుతో పొలాల సర్వేకి గత ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అంతేకాకుండా.. సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు ఉండాలన్న నాటి సీఎం జగన్ కోరిక తీర్చేందుకు రూ.650 కోట్లు ఖర్చయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. కేంద్రం చెప్పిన రీ సర్వేలో ఎక్కడా రాళ్ల పాతమని చెప్పకున్నా.. తన బొమ్మల కోసం గ్రానైట్ రాళ్ల సిద్ధం చేశారని అధికారులు వెల్లడించారు.

## తమిళనాడు జల్లికట్టు వేడుకలలో విషాదం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



తమిళనాడు జల్లికట్టు వేడుకలలో విషాదంనెలకొంది. శివగంగలోని కారైకుడిలో నిర్వహించినమంజువిరాట్టు కార్యక్రమంలో ఎద్దు దాడిలోఓయువకుడుమరణించాడు. ఎద్దును మచ్చిక చేసుకునే క్రమంలో ఈ ఘటనజరిగింది. ఎద్దు కుమ్మడంతో 28 ఏళ్ల వ్యక్తి మరణించాడు. ఈకార్యక్రమం కోసం మొత్తం 10 ఎద్దుల్ని తీసుకువచ్చారు. ప్రతీఎద్దుని 30 నిమిషాల పాటు మైదానంలో ఉంచుతారు. తొమ్మిదిమంది వ్యక్తులు వాటిని మచ్చిక చేసుకునేందుకుప్రయత్నించారు.కార్యక్రమంలో పాల్గొనేందుకు మదురై, తిరుచ్చి, రామనాథపురం, పుదుకొట్టై సహా పలు జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చారు. అయితే, ఈ ఈవెంట్ నాలుగో రౌండ్లో సేలంకి చెందిన కార్తీక్ అనే యువకుడు దూసుకువెళ్తున్న ఎద్దును తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా, ఆ ఎద్దు అతడి ఛాతీపై బలంగా కమ్మింది. దీంతో వెంటనే కార్తీక నెలపై పడిపోయాడు. ఎద్దు కొమ్ముల కారణంగా గాయాలు కావడంతో పాటు బలంగా ఛాతీపై కుమ్మడంతో గుండెపోటుతో కార్తీక్ మరణించినట్లు వైద్యులు తేల్చారు.

## ప్రశాంత్ కిషోర్ రాజకీయ పార్టీ జన్ సురాజ్ పార్టీ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:




బీహార్ వేదికగా మరో పార్టీ రాబోతోంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున ‘జన్ సురాజ్’ పేరుతో పార్టీని స్థాపించబోతున్నట్లు ఆయన ఆదివారం వెల్లడించారు. లక్ష మంది ఆఫీస్ బేరర్లతో తన పార్టీ ప్రారంభం అవుతున్నాని వెల్లడించారు. పాట్నాలోని బాపు సభాఘర్‌లో జన్ సూరాజ్ ప్రచారం సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2న పార్టీని ప్రారంభిస్తున్నామని చెప్పారు.తాను జన్ సురాజ్ పార్టీకి నాయకత్వం వహించనని, పార్టీ సభ్యుల నుంచే నాయకులను ఎన్నుకుంటానని ఆయన చెప్పారు. మెరుగైన విద్య, ఉద్యోగాలు లేదా ఆరోగ్య సంరక్షణ కోసం బీహార్‌కు చెందిన తరువాతి తరం ప్రజలు రాష్ట్రం వెలుపలకు వెళ్లకుండా ఉండేలా కృషి చేయాలని ప్రశాంత్ కిషోర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాల కోసం మీరు కష్టపడాలని ప్రసంగంలో చెప్పారు. 2025లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ నాయకత్వం గురించి మాట్లాడుతూ.. ఏడుగురు సభ్యుల కమిటీ ఆగస్టు 15 నుంచి 20 వరకు పార్టీలోని 25 అత్యున్నత పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కమిటీలో సమస్తిపూర్ నుంచి డాక్టర్ భూపేంద్ర యాదవ్, బెగుసరాయ్ నుంచి ఆర్ఎన్ సింగ్, రిటైర్డ్ ఐఏఎస్ సురేశ్ శర్మ, సివాన్ నుంచి న్యాయవాది గణేష్ రామ్, తూర్పు చంపారన్ నుంచి డాక్టర్ నసీమ్, భోజ్‌పూర్ నుంచి రిటైర్డ్ ఐఏఎస్ అరవింద్ సింగ్, ముజఫర్‌పూర్ నుంచి స్వర్ణలతా సాహ్ని ఉంటారని కిషోర్ తెలిపారు

## నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు శాలువాతో సత్కరించిన ఎం డి ఆర్ ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్



ప్రజా గొంతుక న్యూస్ జులై 29

పటాన్ చెరు పట్టణంలోని శ్రీ పంచముఖ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మరియు బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీ రాజ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కొండా మనోహర్ గుప్తా శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, చందు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు ప్రతి గ్రామ గ్రామాన నిర్మాణం చేసి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ జులై 29



పాత్రికేయ మిత్రులకు సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సంస్థగత నిర్మాణం చేపట్టాలి వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం ఎం ఆర్ పి ఎస్ వీహెచ్పీఎస్ చేసే పోరాటంలో భాగస్వామ్యం కావాలిఅబ్రహం మాదిగఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సంగారెడ్డిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక నీతి సూర్యుడు మందకృష్ణ మాది ఆదేశాల మేరకు ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంజీరా హొటల్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశం ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చంద్ర మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం ఎస్ పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం ప్రతి గ్రామ గ్రామాన చేపట్టాలని అలాగే ఎమ్మార్పీఎస్ జండా గద్దెలు గ్రామ గ్రామాన నిర్మించి ఆవిష్కరణ చేయాలని 30 ఏళ్ల వర్గీకరణ పోరాటం చివరి దశకు వచ్చిందని వచ్చేనెల ఆఖరి వారంలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రతి నాయకుడు బాధ్యతగా పటిష్టమైన నిర్మాణం చేయలని పిలుపునిచ్చారు ఇట్టి సమావేశంలో మైసగళ్ళ బుచ్చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు సడకుల క్రిష్ణ మాదిగఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు గంధగళ్ళ వీరయ్య మాదిగాఎమ్మెస్ పి అధ్యక్షులు ముత్తరగళ్ళ రాజు మాదిగ ఎమ్మెస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధ గళ్ళ ప్రసాద్ మాదిగ ఎమ్మెస్పీ జిల్లా కార్యదర్శి నవీన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిన్నారం మండల కన్వీనర్ ఏసు మాదిగఎమ్మెస్ పి అమీన్పూర్ మండల్ ముక్కగళ్ళ బిక్షపతి మాదిగ మోహన్ మాదిగ,డప్పు సత్యం మాదిగ కార్యకర్తలు పాల్గొన్నారు సామాజిక ఉద్యమ నమస్కారాలతోమీ మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి

## బోనాలు తెలంగాణ సంస్కృతికి సంప్రదాయమని మెదక్ ఎంపీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు

ప్రజా గొంతుక న్యూస్ జూలై 29



పటాన్చెరు మండలం నందిగామ గ్రామంలో నిర్వహించిన బోనాల మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు,నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ కు ఘనంగా స్వాగతం పలికారు,అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేందుకు ఈ బోనాల మహోత్సవాలు జరుపుకుని అమ్మవారికి మొక్కులు చెలించుకుంటారని తెలిపారు, ఈ సందర్భంగా నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం రాములు ఆధ్వర్యంలో ఫలరాంబండి ఊరేగింపు కార్యక్రమాని ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో బొబ్ర వెంకట్ రెడ్డి, ఎర్రోళ్ల గోపాల్, శివానందం, పల్లె శ్రీశైలం,రాములు,విక్రమ్ గౌడ్, గౌరమియా,మహేష్,నర్సింలు, గోపి, నరేందర్,రాజేందర్, ఈశ్వర్,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్
ప్రజా గొంతుక జులై 29 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి మండలంలో ముఖామామిడి పంచాయతీ గుట్టగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ కమిటీ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,అందుకు గాను ఆగస్టు 1వ తేదీన ములకలపల్లి లో జరిగే ప్రదర్శన మరియు ధర్నాను విజయవంతం చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు.అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న ఈ నెల జులై 16వ తారీఖున అకాల మరణానికి గురయ్యారు వారి చిత్రపటానికి నివాళులర్పించి కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు.కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 50 సంవత్సరాలు సుదీర్ఘకాలం పాటు విప్లవ ఉద్యమంలో పనిచేశారని కొనియాడారు.ఆయన జీవితం ప్రజలకు అంకితం చేశారు అని అలాంటి వ్యక్తులను ఆదర్శం తీసుకొని విప్లవోద్యమంలో ముందుకు కొనసాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ,గుట్ట గూడెం గ్రామ కార్యదర్శి కణితి వెంకటేశ్వర్లు,దండా గోపాలరావు,సవలం సత్యనారాయణ,మెచ్చు మల్లేష్,కనితి రాంబాబు,కనితి వెంకటేశ్వర్లు,కనితి వీరస్వామి,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సాత్ర బోయిన వెంకటేశ్వరరావు,ముత్యం బిక్షం,ఎస్ కే ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): భారతీయ జనతా పార్టీ కులకచర్ల మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్ ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటగిరి శివరాజ్,కరణం ప్రహ్లాద్ రావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపునకు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు,ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్,సర్పంచ్, ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లోసత్తా చాటి సరికొత్త అధ్యయన్ని లెక్కించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీల పథకాల గురించి బడ్జెట్లో మూసే ఎత్తలేదని హెద్దెవా చేశారు.గత ప్రభుత్వ హాయంలో కులకచర్ల చిన్న గేటు నుండి ప్రధాన చౌరస్తా వరకు రోడ్డు నిర్మాణంలో భాగంగా పనులు చేపట్టిన ఇప్పటివరకు పూర్తి కాలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి అనునిత్యం ప్రధాన రహదారిపై తిరుగుతూ చూస్తున్నారే తప్ప ఏ ఒక్కరోజు కూడా రోడ్డు నిర్మాణ పనులపై అధికారుల దృష్టికి తీసుకుపోయిన సందర్భం లేదని హెచ్చరించారు.రోడ్డు నిర్మాణంలో భాగంగా నిరుపేదలైన ఎంతోమంది ఇల్లు కోల్పోయి నిరాశ్రయులుగా ఉన్న వారిని పట్టించుకున్న పాపాన పోలేదు.ఇప్పటికైనా వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఘనపురం వెంకటయ్య గౌడ్,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గిరిగంటి కేశవులు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్, శంకర్ నాయక్, చౌడపూర్ మండల అధ్యక్షులు సిహెచ్ బందయ్య, మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చౌహన్,మాజీ ఎంపిటిసి వార్వల్ల అంజయ్య,మండల ప్రధాన కార్యదర్శులు సిహెచ్ హనుమంతు, గుడాల వెంకటేష్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయిని భీమయ్య,గిరిజన మోర్చ అధ్యక్షులు మహేష్ నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చలివేంద్రం మహేష్, కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షులు జుట్టు వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు చాగంటి,నర్సింలు, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్,మండల కార్యదర్శి,కొండ ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ వెంకటేష్,రాంపూర్ రామకృష్ణ,కమ్మరి ప్రశాంత్,ఇప్పాయిపల్లి వెంకటయ్య, పుట్టపర్తి ఆంజనేయులు, లాలు, రాజు, పోశయ్య, తిరుమలాపూర్ కృష్ణ, బిజ్జారం రామచంద్రయ్య, ప్రభాకర్, చాపలగూడెం గోపాల్, మొగులయ్య,శివ, పతాంజలి రమేష్, మారుతి,ప్రవీణ్,బుగ్గయ్య,పాండు, బండమీది తండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టులో స్థిరంగా 17.81 టీఎంసీల నీటి నిల్వ...



### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 16,081 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, నంది పంప్ హౌస్, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ద్వారా అదే స్థాయిలో నీటిని పంపిణీ చేస్తున్నామని, ఎల్లంపల్లి ప్రాజెక్టు లో స్థిరంగా 17.81 టీఎంసీల నీటి నిల్వ ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలం లోని ఎల్లంపల్లి రిజర్వాయర్ ను సందర్శించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వస్తున్న వరద వివరాలు, ఔట్ ఫ్లో, ప్రాజెక్టులో నీటి నిల్వ తదితర అంశాల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి కడెం ప్రాజెక్టు నుంచి 8 వేల 203 క్యూసెక్కులు , స్థానిక క్యాచ్ మెంట్ ఏరియా నుంచి 7 వేల 879 క్యూసెక్కులు మొత్తం 16 వెల 081 క్యూసెక్కుల వరద ఇన్ ఫ్లో వస్తుండగా, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కు 331 క్యూసెక్కుల నీటిని, నందీప్ పంప్ హౌస్ ద్వారా 15 వేల 750 క్యూసెక్కుల వరదను ఎత్తిపోస్తున్నామని, ప్రాజెక్టులో మొత్తం 17.81 టీఎంసీల నీటి నిల్వ స్థిరంగా ఉందని ,ఎల్లంపల్లి రిజర్వాయర్ 62 గేట్లు మూసి ఉన్నాయని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు దగ్గర అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల అంతయ్య కనబడుటలేదు

ఆచూకీ తెలిసినవారు తెలియజేయగలరని మనవి

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్

పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన గొల్ల అంతయ్య వయస్సు 58 తెలుపు కలర్ చొక్కా ధరించి ఉన్నారు ఒక చెయ్యి ఉండి ఇంకొక చెయ్యి లేదు గత రెండు రోజుల నుండి కనబడుటలేదు ఆచూకీ తెలిసినవారు ఈ నెంబర్కి 7032118325 సంప్రదించి ఆచూకీ తెలియజేయగలరని మా యొక్క మనవి



# సింగరేణి సంస్థను రక్షించుకుకుందాం

కేంద్ర బిజెపి భోగ్గు గనుల వేలాన్ని రద్దు చెయ్యాలి

సిపిఎం జిల్లా నాయకులుకల్లెపల్లి అశోక్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



సోమవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బసంతనగర్ లో సింగరేణి పరిరక్షణ యాత్ర పోస్టర్ ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న బొగ్గు గనుల వేలానికి వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కొంగుబంగారంగా ఉన్నటువంటి సింగరేణి సంస్థను ఈరోజు బడకార్పొరేట్ శక్తులకి అప్పన్నంగా అప్పజెప్పే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుంది సుమారు 75 వేల మంది కార్మికులు పనిచేస్తున్న సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేసి కార్మికులను తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుంది సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ బస్సుయాత్ర కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 29 నుండి ఆగస్టు 5 వరకు సింగరేణి పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరుగుతుంది. ఈయాత్ర బెల్లంపల్లిలో జూలై 29 యాత్రన ప్రారంభం కానుందిఈనెల 31 న ఈ యాత్ర గోదావరిఖని వస్తుంది ఈ సందర్భంగా సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను విజయవంతం చేయవలసిందిగా ప్రజలందరినీ కోరుతున్నాం ఈ కార్యక్రమంలో నాయకులు , బూడిద రామస్వామి,శ్రీనివాస్,అనిల్,స్వామి,వెంకటేష్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల హరిదీప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల బీఆర్ఎస్వి నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్(ఎం)

ఆత్మకూరు మండల కేంద్రములో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శులు నాతి మల్లికార్జున్ గౌడ్,గట్టు విశాల్, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ డైరెక్టర్ కదిరె నవిన్,మల్ల క్రాంతి,బండ క్రిష్ణ యాదవ్,బొంత విఘ్నేష్,జెట్ట మహేష్, చుంచు నరేందర్,మహ్మద్ షరీఫ్,శిగ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నారి శక్తి అవార్డు గ్రహీత, జర్నలిస్ట్ చంద్రకళా రెడ్డికి సన్మాన సభను

విజయవంతం చేయండి “ టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలోని టీ జే యూ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వచ్ఛంద సేవకురాలు, శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్, జర్నలిస్టు,తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి,కంది.చంద్రకళ వెంకట్ రాంరెడ్డి అందించిన సేవలను గుర్తించి జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్, ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారి శక్తి పురస్కారం 2024 అవార్డు ను హైదరాబాద్ లో ప్రధానం చేశారు. జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో జులై 31 తారీఖున, వేదిక :ఎస్వి కాన్ఫరెన్స్ హాల్ భువనగిరిలో ఉదయం 11గం సన్మాన సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సన్మాన సభకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ సలహా దారులు గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , నోముల మల్లేష్ గౌడ్ , మాతంగి శివ తదితరులు పాల్గొన్నారు .



# చైర్మన్ గిరి రేసులో ముందు వరుసలో సుంకరి రమేష్

కాంగ్రెస్ నిబద్ధ కార్యకర్తగా పార్టీ బలోపేతానికి సేవలు

గతంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా పని చేసిన అనుభవం

హస్తం శ్రేణులకు అండగా నిలుస్తూ పార్టీకి విధేయుడుగా నిలిచిన కార్యకర్త

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:





కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ.. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన నిబద్ధ కార్యకర్త సుంకరి రమేష్. ఏండ్లుగా పార్టీలో కొనసాగుతూ.. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు, వ్యాపారస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజానీకంతో విస్తృత సంబంధాలు కలిగిన సుంకరి ఉమామహేశ్వరి రమేష్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో ముందు వరుసలో నిలుస్తున్నారు. 2000 సంవత్సరం నుంచి హస్తం పార్టీలో కార్యకర్తగా మొదలై.. నాయకుడిగా పార్టీలో ఎదిగి.. పార్టీకి విశేష సేవలు అందిస్తున్నారు. జననేత, దివంగత సీఎం డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు శ్రేణుల్లో మనోధైర్యాన్ని నింపి.. అధికారం దరిదాపుల్లో లేని సమయంలో పార్టీ నే నమ్ముకుని సేవలందించారు. సుంకరి రమేష్ ఆనాటి అధికార పార్టీ బీఆర్ ఎస్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల్లో చైతన్యాన్ని నింపారు. టిపిసిసి అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో చేపట్టిన పాదయాత్రలో కీలకంగా వ్యవహరించారు. సహజ వనరులు ఇసుక దోపిడీకి వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలో కాంగ్రెస్ నాయకుడు రమేష్ క్రియాశీలకంగా వ్యవహరించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆపన్న హస్తం అందిస్తూ.. సొంత డబ్బులతో కార్యక్రమాలను నిర్వహించడం లోనూ వెనకాడ లేదు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్ వొడితల ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యక్రమాలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా సేవలందిస్తున్న రమేష్.. తనకు పార్టీలో ఉన్న విస్తృత అనుభవం పరిజ్ఞానం నేపథ్యంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. చైర్మన్ గిరి రేసులో రమేష్ అభ్యర్థిత్వం ముందు వరుసలో ఉన్నట్టు తెలుస్తోంది. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఇల్లందకుంట దేవస్థాన కమిటీ సభ్యుడిగా, రెండు పర్యాయాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా సేవలందించిన సుంకర రమేష్ కు చైర్మన్ గిరి దాదాపుగా ఖరారు అయిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేసులో ఉన్న వారిలో రమేష్ అభ్యర్థిత్వం అందరికంటే ముందున్నట్టుగా పార్టీ వర్గాల సమాచారం.

# ముందడుగు వేసిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్



ఈ రోడ్డు ఇంత అద్వానమా

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

వీణవంక మండలంలోని లసుమ్మక్కపల్లి ప్రధాన రహదారిపై గత 10 రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్డు బురద మయంగా మారింది. అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ తన సొంత ఖర్చులతో నాలుగు ట్రాక్టర్లు, రెండు టిప్పర్ల మొరం తీసుకువచ్చి , శుభ్రం చేశాడు. మొరం పోసేవారు లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయవలసిన నాయకులు పట్టించుకోవడం లేదు.యువ నాయకుడు ముందుకు వచ్చి తన సొంత ఖర్చుతో, చేయించాడు. తను చేస్తున్న మంచి పనులకు గాను గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కవిత గానాన్ని వినిపించిన పోతుగంటి వీరాచారి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఆంధ్ర ప్రదేశ్ లోని కాకినాడ జిల్లాలో ఐ.ఎస్.ఓ.గుర్తింపు పొందిన,అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక,సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నిర్వహణ సారథ్యంలో శ్రీ శ్రీ కళావేదిక కాకినాడ జిల్లా కమిటీ పిఠాపురం రాజా"స్ వారి ప్రభుత్వ కళాశాల (అటాన్ మాస్) కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఆడిటోరియంలో 137 వ శతాధికా కవి సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త.డా.పోతుగంటి వీరాచారి తన కవిత గానాన్ని ఆదివారం వినిపించారు. వీరాచారి తెలుగు భాషా,సంస్కృతి-సాంప్రదాయాల అభివృద్ధికి సాహిత్య%శీ%, ద్వారా కృషి చేస్తున్నందుకు అభినందిస్తూ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, మరియు జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జిల్లా అధ్యక్షురాలు సుమశ్రీ చేతుల మీదుగా జ్ఞాపిక పూలమాల, శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవులు రచయితలు సాహితీ అభిమానులు వీరాచారి నీ అభినందించారు. అనంతరం పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈ సన్మానంతో మరింత బాధ్యత పెరిగిందని, రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని తనను సన్మానించిన శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కమిటీ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి గారు. జాతీయ రాష్ట్ర కమిటీ సభ్యులు, రెండు తెలుగు రాష్ట్రాలే కాక కర్ణాటక, ఒరిస్సా నుంచి మొత్తం150 మంది కవులు పాల్గొన్నారు.

# మాధిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్ 30వ వార్షికోత్సవం హాత్నూరా లో మరియు నవాబు పెట గ్రామంలో జెండా ఆవిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్ జూలై 29

ప్రతి మాదిగ పల్లెల్లో మాదిగల ఆత్మగౌరవ జెండా ఎం ఆర్ పి ఎస్ ఎగరాలి మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి హాత్నూర లో దేవులపల్లి మహేష్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, అధ్యక్షతన జరిగిన, మరియు నవాబు పెట లో చిల్పిశేట్టి ఎల్లాయ్య మాదిగ ఎం.ఆర్.పి.ఎస్ నవాబు పెట గ్రామ కన్వీనర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైసగల్ల బుచేంద్ర మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 29-07-2024 మాధిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్ తన 30వ వార్షికోత్సవాన్ని హాత్నూరా గ్రామంలో మరియు , నవాబు పెట లో ఘనంగా జరుపుకోవడం ఈ వేడుక మూడు దశాబ్దాలుగా మాధిగ సమాజం హక్కుల కోసం అంకితభావంతో పోరాడుతున్న సంస్థ యొక్క ప్రత్యేక సందర్భాన్ని సూచిస్తుంది ఈ వేడుక జెండా ఎగురవేత్తతో ప్రారంభమైంది, ఇది ఏకతా మరియు పురోగతిని ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నాయకులు, స్థానిక ప్రతినిధులు, మరియు మాధిగ సమాజ సభ్యులు పాల్గొని, గత మూడు దశాబ్దాలలో సాధించిన విజయాలు మరియు సవాళ్ళపై ఆలోచించారు ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ నాయకులు తమ సంస్థ యొక్క ప్రయాణాన్ని, మాధిగ సమాజానికి రిజర్వేషన్లు మరియు ప్రయోజనాలను అందించడంలో పొందిన ముఖ్యమైన విజయాలను, మరియు నేడు న్యాయ వాస్తవాల పరిష్కారాన్ని అడిగే ప్రయత్నాలను వివరించారు. వారు సమాజ సాధన, న్యాయం మరియు సమాన అవకాశాల కోసం పోరాటాన్ని కొనసాగించడంపై వారి అంకితభావాన్నిపునరుద్ఘాటించారు.వార్షికోత్సవ వేడుకలో ఎం ఆర్ పి ఎస్ లో ప్రముఖ వ్యక్తులు తమ ఉత్తేజకరమైన సందేశాలను పంచుకున్నారు, సమాజానికి సంభవించే సవాళ్ళను ఎదుర్కొనే విధానం గురించి మాట్లాడారు 30వ వార్షికోత్సవ జెండా ఎగురవేత్త కార్యక్రమం, మాధిగ సమాజం యొక్క సుఖసౌకర్యం మరియు అభివృద్ధి కోసం ఎం ఆర్ పి ఎస్ యొక్క అంకితభావాన్ని పునరుద్ఘాటించిన ఒక సందర్భం ఈ కార్యక్రమం సామూహిక చర్య ద్వారా సామాజిక న్యాయ సాధన కోసం శ్రద్ధతో కొనసాగించాల్సిన అవసరాన్ని సూచించింది మాధిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం.ఆర్.పి.ఎస్ మాధిగ సమాజం హక్కుల కోసం పోరాడుతున్న ప్రముఖ సంస్థ సంస్థాపన సంవత్సరము లో స్థాపించబడిన ఎం ఆర్ పి ఎస్ మాధిగ ప్రజల యొక్క గొంతు వినిపించడంలో మరియు సామాజిక ఆర్థిక న్యాయం సాధనలో కీలకమైన పాత్ర పోషించింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో గందగల్ల వీరయ్య మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తారగల్ల రాజు మాదిగ ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులపల్లి మహేష్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోండని శ్రీకాంత్ మాదిగఎం ఆర్ పి ఎస్ హత్నూర మండల ప్రధాన కార్యదర్శి ఆశనోల్ల దుర్గా దాసు మాదిగ ఎం ఆర్ పి ఎస్ చిలప్ చెడ్ మండల కన్వీనర్ నల్లోల్ల మెగులయ్య మాదిగ చిల్పిచేట్టి ఎల్లయ్య మాదిగ ఎర్రోళ్ల గంగయ్య మాదిగ మైసగల్ల అంజయ్య మాదిగ లింగమెల్ల రాజు మాదిగ బక్కోల్ల నర్సింలు మాదిగ

రామకృష్ణ మాదిగ ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తలు మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు సామాజిక ఉద్యమా నమాస్కారలతో.మీ.మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి

## బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ను మర్యాదపూర్వకంగా కలిసిన



ఖమ్మం 58 డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకుడు గార్లపాటి మురళి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

హైదరాబాద్ లోనే బీసీ కార్పొరేషన్ ఆఫీస్ ట్యాంక్ బండ్ నందు ఉన్నటువంటి ఆఫీసులో బీసీ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ను సాలువతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం 58 డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకుడు గార్లపాటి మురళి పలు సమస్యలను వివరించిన మురళి దీనికి సానుకూలంగా స్పందించిన బీసి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత.. పర్యాటకుల సందడి!



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మూడు గేట్లను 10 అడుగుల మేర గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.మధ్యాహ్నం 3.30గంటల సమయానికి శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 878.90 అడుగులుగా ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 182.61 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 4,67,210 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో 82,738 క్యూసెక్కులుగా ఉంది. వరద ప్రవాహం భారీగా వస్తుండటంతో మూడు గేట్లను ఎత్తిన అధికారులు ఒక్కో గేటు నుంచి 27వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు. 6, 7, 8 గేట్లను ఎత్తడం ద్వారా మొత్తంగా 81వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదలైంది. కృష్ణమ్మ పరవళ్లు తొక్కడాన్ని వీక్షించేందుకు సందర్శకులు తరలివస్తున్నారు.



## కబడ్డీ విజేతలుగా స్వామి వివేకానంద స్కూల్ విద్యార్థులు



సౌత్ స్కూల్ కబడ్డీ ఛాంపియన్ షిప్-2024 కైవసం
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

సౌత్ ఇండియన్ స్కూల్ కబడ్డీ అసోసియేషన్ వారు నిర్వహించిన సౌత్ స్కూల్ కబడ్డీ ఛాంపియన్ షిప్-2024లో తెలంగాణ రాష్ట్రం నుండి సూరారం కాలనీకి చెందిన స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు సత్తా చాటి మొదటి స్థానంలో నిలిచారని స్కూల్ కరస్పాండెంట్ నర్సిరెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ తరపున అండర్ -14, అండర్-17 విభాగాలలో ఉప్పలపాటి విక్రమ్, ఉప్పలపాటి వరలక్ష్మి, రంగు రష్మిత, మాలోత్ అరవింద్, నక్క మహేష్, మొకాన వినయ్ లు కబడ్డీ పోటీలలో పాల్గొని సత్తా చాటి తెలంగాణ ఖ్యాతిని పెంచారని ఆనందం వ్యక్తం చేశారు. తమ సమీప ప్రత్యర్థి జట్టు ఆంధ్ర ప్రదేశ్ తో హెూరాహెూరిగా తలపడిన తెలంగాణ జట్టు చివరకు విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచించదని విజేతలకు వారు శుభాకాంక్షలు తెలిపారు.ఆగష్టులో నిర్వహించే ఆల్ ఇండియా స్కూల్ కబడ్డీ ఛాంపియన్ షిప్ లో పాల్గొనడానికి తెలంగాణ జట్టు సిద్ధమవుతుందని తెలిపారు. స్వామివేకానంద్ స్కూల్ లో చదువుతో పాటు క్రీడలు, వివిధ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడం తమకు ఎంతగానో గర్వకారణంగా ఉందని స్కూల్ కరస్పాండెంట్ నర్సిరెడ్డి వివరించారు. ట్రోఫీ గెలిచిన విజేతలను అభినందిస్తూ వారు మరిన్ని పతకాలు సాధించి ఉన్నతంగా ఎదగాలని ప్రోత్సహించారు.

## ఒలింపిక్స్‌లో పతకం.. మనుపై రొడ్డ అజయ్ కుమార్ ప్రశంసలు

రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్ పర్సన్ రోడ్డ అజయ్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- పారిస్ ఒలింపిక్స్‌లో మహిళా షూటర్ మను భాకర్ కాంస్య పతకం సాధించిన విషయం తెలిసిందే. మహిళల 10మీ ఎయిర్ పిస్టల్ విభాగంలో పతకాన్ని సాధించిన మను.. విశ్వక్రీడల్లో భారత్ పతకాల ఖాతా తెరిచింది.ఒలింపిక్స్‌లో షూటింగ్ కేటగిరిలో పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచింది. దాంతో, ఆమెపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.అద్భుతమైన పోరాటంఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకాన్ని అందించిన షూటర్ మను బాకర్‌పై రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్ పర్సన్ రోడ్డ అజయ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. ఆమె విజయాన్ని అద్భుత పోరాటంగా వర్ణించారు. టోక్యో ఒలింపిక్స్‌లో పతకం చేజారిందని నిరాశ చెందకుండా.. ఆమె చూపిన పోరాటపటిమ తనను ఆశ్చర్యపరిచిందని చెప్పుకొచ్చారు.“ఇది నమ్మశక్యం కానిది.. టోక్యో ఒలింపిక్స్‌లో ఎదురైన వైఫల్యాన్ని దాటుకొని ఇక్కడామె అద్భుత ప్రదర్శన చేసింది. కాంస్య పతకం సాధించింది. ఎన్నో త్యాగాలు, కఠిన శ్రమతోనే ఈ విజయం సాధ్యమవుతుంది. ఈ క్రీడల కోసం ఎంతటి ఒత్తిడిని ఎదుర్కొంటారో మాకు తెలుసు. ఆమె విజయం స్ఫూర్తిదాయకం. ఎంతోమందిలో ప్రేరణ నింపుతుంది..” అని రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్ పర్సన్ రోడ్డ అజయ్ కుమార్ మెచ్చుకున్నారు.

## రాష్ట్రస్థాయి పౌరాణిక నాటక పోటీలు ముగిసాయి.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



శ్రీవాణి సాంస్కృతిక సంస్థ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పౌరాణిక నాటక పోటీలను భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం వారి సౌజన్యంతో తేదీ 27, 28 జులై శనివారము ఆదివారము షాద్ నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. రెండవ రోజు తేదీ 28 ఆదివారం రోజున, షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ నాయకులు ఎల్లనమోని అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉదయం 10 గంటలకి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిజెపి నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పురపాలక సంఘం చైర్మన్ నరేందర్ పాల్గొన్నారు. తేదీ 27 శనివారం రోజున 11 బృందాలు పాల్గొనగా... తేదీ 28 ఆదివారం రోజున 11 బృందాలు పాల్గొన్నాయి.పరిశీలించిన న్యాయ నిర్ణయితలు... సాల్వా చారి ,భవాని, జగదీశ్వర్ రెడ్డి, రామాచారిద్రోణాచారి ఈ నలుగురు న్యాయ నిర్ణయితలు విజేతలను ఎంపిక చేయడం జరిగింది.మొదటి బహుమతి మైత్రి కళాపరిషత్తు దేశాయపల్లి గ్రామం, మహమ్మదాబాద్ మండలం, పాలమూరు జిల్లా, శ్రీకృష్ణాంజనేయ యుద్ధం (కృష్ణకుచేల ఘట్టం) ప్రదర్శించారు. రెండవ బహుమతి స్వరళహరి కల్చరల్ అకాడమీ పాలమూరు వారు శ్రీకృష్ణరాయబారం నాటకంలోని (శయన దృశ్యం) ప్రదర్శించారు. మూడవ బహుమతి శ్రీ నవజ్యోతి కళానాట్యమండలి గంగాపురం, జడ్చర్ల శ్రీకృష్ణరాయబారం నాటకంలోని (శయన దృశ్యం)ప్రదర్శించారు.కార్యక్రమము ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీవాణి సాంస్కృతిక సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కళాబంధు శ్రీ బండారి రమేష్, ప్రముఖ వ్యాపారవేత్త పాతూరు వెంకట్రావు, ఠాగూర్ హై స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, ప్రముఖ న్యాయాలధి చెంది మహేందర్ రెడ్డి, ఫరూఖ్ నగర్ మండలం మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు.




## ఆదుకుంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి

యాదాద్రి జూలై 29 ప్రజా గొంతుక ప్రతినిధి



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలను అనారోగ్య సమయంలో ఆదుకుంటున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కోనపూరి చంద్రయ్యకు రూ.45 వేల రూపాయలు దంతూరి చంద్రమ్మకు రూ. 55 వేల 500 రూపాయలు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాలోజు రాజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోద అచ్చయ్య గ్రామశాఖ అధ్యక్షులు కాట%శీ% గణేష్ రాపోలు ఎల్లయ్య బొడిగె యాదయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కార్యాలయంలో 19వ డివిజన్ బి ఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ నందిగామ మహేష్ ముదిరాజ్ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై రాము, కళ్యాణ్, రాకేష్, మహేష్ వారి బృందం సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన నోముల.సిద్దు గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠమ్ జాతీయ మాసపత్రిక ఎడిటర్ నోముల సిద్దూ గౌడ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా నోముల సిద్దూ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల అందరికి అక్రిడేషన్ కార్డులు , ఇండ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు . ముఖ్యంగా మా యాదాద్రి జిల్లాలో గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు కొందరికే ఇచ్చారని అవి కూడా పెండింగ్ లో ఉన్నాయని గుర్తు చేశారు . కొత్తగా మీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్ట్ కి అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని సౌకర్యాలు జర్నలిస్టులకి అందించాలని కోరారు .

## బిమాదిగ హక్కుల దండోరా



ఎం.హెచ్.డి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ.బి

ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

మున్సిపల్ పరిధిలోని స్థానిక పాత మార్కెట్ నందు ఎం.హెచ్.డి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో "చలో ఢిల్లీ" పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఒకటి, రెండు తేదీలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయడం జరుగుతుందని, ఇప్పుడైనా ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల నుండి నాన్చుతున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాలేశ్వరపు సాల్మన్ మాదిగ, హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, మాదిగ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, ఎస్ అంజి, గుల్లి అయాన్, దొడ్డే మహేందర్, దొడ్డే రాకేష్, గజ్జల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంప్రదాయ ప్రతీక బోనాల పండుగ

బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్

లాల్ దర్వాజా మహంకాళి సింహ వాహిని ఆలయ పోతారాజ్ పోసాని అశ్విన్ ముదిరాజ్ ను

శాలువతో సత్కరించిన బీజేవైఎం మేకల ఆనంద్ ముదిరాజ్

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



తెలంగాణ సంప్రదాయ ప్రతీక బోనాల పండుగ, సందర్భంగా అన్నారు లాక్ దర్వాజా మహంకాళి అమ్మవారు ఆయన సోమవారం దర్శించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు.ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్,

లాల్ దర్వాజా మహంకాళి సింహ వాహిని ఆలయ పోతారాజ్ పోసాని అశ్విన్ ముదిరాజ్ ను వారి నివాసం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువతో సత్కరించిన బీజేవైఎం మేకల ఆనంద్ ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో గ్రామ దేవతలకు ప్రత్యేక నైవేద్య సమర్పణ చేస్తారన్నారు.అందుకు బోనాల వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా జరుపుతారని చెప్పారు. ఇది తెలంగాణకే ఎంతో ప్రత్యేకమన్నారు. అంతేకాకుండా పోతురాజుల వీరంగాలు, శివసత్తుల కోలాటాలు బోనాల వేడుకలకు శోభను తెస్తాయని వివరించారు.తెలంగాణ వాసుల సంప్రదాయాల పరిరక్షణకు తామెల్లప్పుడూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి దర్శించుకున్న వారిలో నీరటి రాజు ముదిరాజ్, శంషాబాద్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్,బొబ్బిలి దయనాథ్

మెరుగుమురళి,బండి.రమేష్,ప్రసత్,బాలరాజ్,ప్రవీణ్,కృష్ణ,నాగరాజ్,శ్రీను,గణేష్,లడ్డు,నరేష్,శ్రీకాంత్,కుమార్,బద్రి,తరుణ్,ఉదయ్కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, అసెంబ్లీలో చాంబర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలసి వికారాబాద్-పరిగి-కృష్ణా రైల్వే లైన్ పనులపై రైల్వే అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వారితోపాటు ఈ కార్యక్రమంలో నారాయణపేట్ ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి మరియు చీఫ్ ఇంజనీర్ సౌత్ సెంట్రల్ రైల్వే సుబ్రహ్మణ్యం,సంబంధిత శాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పౌరాణిక నాటక పోటీలు ముగిసాయి.

కళాకారుల ప్రదర్శన అద్భుతం అంటూ కితాబ్

ప్రజా గొంతుక /జులై 29/రంగా రెడ్డి జిల్లా బ్యూరో





శ్రీవాణి సాంస్కృతిక సంస్థ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పౌరాణిక నాటక పోటీలను భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం వారి సౌజన్యంతో తేదీ 27, 28 జులై శనివారము ఆదివారము షాద్నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. రెండవ రోజు తేదీ 28 ఆదివారం రోజున, షాద్నగర్ మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ నాయకులు ఎల్గనమోని అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉదయం 10 గంటలకి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిజెపి నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అందే బాబయ్య పురపాలక సంఘం చైర్మన్ నరేందర్ పాల్గొన్నారు. తేదీ 27 శనివారం రోజున 11 బృందాలు పాల్గొనగా... తేదీ 28 ఆదివారం రోజున 11 బృందాలుపాల్గొన్నాయి.పరిశీలించిన న్యాయ నిర్ణయితలు... సాల్వా చారి ,భవాని, జగదీశ్వర్ రెడ్డి, రామాచారి ద్రోణాచారి ఈ నలుగురు న్యాయ నిర్ణయితలు విజేతలను ఎంపిక చేయడం జరిగింది.మొదటి బహుమతి మైత్రి కళాపరిషత్తు దేశాయపల్లి గ్రామం, మహమ్మదాబాద్ మండలం, పాలమూరు జిల్లా, శ్రీకృష్ణాంజనేయ యుద్ధం (కృష్ణకుచేల ఘట్టం) ప్రదర్శించారు. రెండవ బహుమతి స్వరళహరి కల్చరల్ అకాడమీ పాలమూరు వారు,శ్రీకృష్ణరాయబారం నాటకంలోని (శయన దృశ్యం) ప్రదర్శించారు. మూడవ బహుమతి శ్రీ నవజ్యోతి కళానాట్యమండలి గంగాపురం, జడ్చర్ల,శ్రీకృష్ణరాయబారం నాటకంలోని (శయన దృశ్యం)ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ చాటిన కళాకారులకు ముఖ్య అతిథులు నగదు తోపాటు ప్రశంస పత్రాలను అందజేశారు.కార్యక్రమము ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీవాణి సాంస్కృతిక సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కళాబంధు శ్రీ బండారి రమేష్, ప్రముఖ వ్యాపారవేత్త పాతూరు వెంకట్రావు, తాగూర్ హై స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, ప్రముఖ న్యాయాలధి చెంది మహేందర్ రెడ్డి, ఫరూఖ్ నగర్ మండలం మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు.

## విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత




ఇస్తున్న రాచకొండ వలిగొండ పోలీస్.వలిగొండ జులై 29 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ మండల కేంద్రంలో సోమవారం.మహిళా పోలీస్ లతో పెట్రోలింగ్ నిర్వహిస్తూ మరియు విసిబుల్ పోలీసింగ్ లో భాగంగా వలిగొండ మండల పరిధిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి డయల్ 100 యొక్క ప్రాముఖ్యత ను ప్రజలకు అవగాహన కలిగించటం జరిగింది.

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

మాదిగ జె ఏ సి జిల్లా యువజన విద్యార్థి విభాగం అధ్యక్షులు సుందిల్ల సతీష్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాదిగ జె ఏ సి మంచిర్యాల జిల్లా యువజన విద్యార్థి విభాగం అధ్యక్షులు సుందిల్ల సతీష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలో జనాభా ప్రతిపాదికన మాదిగలకు 12%రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. మాదిగ జె ఏ సి ఆధ్వర్యంలో ఎస్సి కార్పోరేషన్ తొలి చైర్మన్. తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు పిడమర్తి రవి నాయకత్వంలో ఆగస్ట్ 8.9 తేదీలలో చలో డిల్లి కార్యక్రమాన్ని నిర్వహించటం జరువుతుందన్నారు కాబట్టి మంచిర్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో మాదిగలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.2014 పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే మాదిగల రిజర్వేషన్లు వంద రోజులలో అమలు చేస్తానన్న బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ మాటను మరిచి మాదిగలను 10 సంవత్సరాలు వంచించిదని అన్నారు. తిరిగి 2024లో కూడా మాదిగలు బిజెపికి సహకరించి ఎన్నికల్లో ఎంపి లను గెలిపిస్తే రిజర్వేషన్ ఇస్తామని సాక్షాత్తు ప్రధానమంత్రి మాట ఇవ్వడం జరిగిందని అందుకు అనుగుణంగా యావత్ తెలంగాణ మాదిగలు బిజెపి ఎంపీలకు ఓట్లు వేసి ఎనిమిది పార్లమెంట్ సీట్లు ఇవ్వడం జరి గింది. ఈసారైనా మాదిగలను మోసం చేయకుండా పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి తెలంగాణలో మాదిగలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ల అమలుకై చట్టాన్ని తీసుకొచ్చి అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిజెపి ఎంపీలను తెలంగాణ రాష్ట్రంలో తిరిగని య్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లపాక సంతోష్ దావుల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ ఐడీ కార్డు ఉంటే ఇంటి దగ్గరే వైద్యం

వైద్యం నిర్వహించిన అధికారులు ఇంటికొచ్చి రిపోర్ట్ ఇవ్వడం

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 29 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో 15 రోజుల క్రితం లేబర్ ఐడీ కార్డు ఉన్నవాళ్లకు ఇంటి దగ్గరనే అధికారులు వచ్చి వైద్యం నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఎంతమందికైతే వైద్యం నిర్వహించారు ప్రతి ఒక్కరికి కూడా ఇంటి దగ్గరే రిపోర్ట్స్ ఇచ్చి వెళ్లడం జరిగింది

# సింగరేణిని ప్రైవేటికరణ చేస్తే ఊరుకోం.

బస్సు యాత్రను ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సింగరేణి పరిరక్షణ కై చేపట్టిన బస్సు యాత్ర బెల్లంపల్లి కాంట చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినారు అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... సింగరేణి ప్రభుత్వం పరంలో ఉంది కాబట్టి కార్మికులకు హక్కులు ఉన్నాయి.ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి ప్రైవేటికరణ కోసం వేలం పాటాలు వేస్తున్నారు.సింగరేణి ప్రైవేటికరణ అయితే కార్మికులకు హక్కులు, భద్రత ఉండదు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి ప్రైవేటికరణ చేయమని చెప్తూనే, మొన్న జరిగిన వేలం పాటలో కాంగ్రెస్ ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి పాల్గొనడం దేనికి సంకేతం.దీనికి రాష్ట్ర ప్రభుత్వం సమాదానం చెప్పాలి.మన రాష్ట్రంలోని బొగ్గు బావులను ప్రైవేటికరణ చేస్తూ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఒరిస్సాలోని నైని గని కోల్ ప్రాజెక్టు నుండి బొగ్గు కొనుగోలు చేయాలని చెప్తుంది.దీనిని ఏమంటారు. కార్మికులరా ఆలోచించాలి. సింగరేణిలో ఎక్కువ శాతం వాటగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుంది.వెంటనే అసెంబ్లీలో సింగరేణిని ప్రైవేటికరణ చెయ్యమని తీర్మానం చేయండి. అన్ని రాజకీయ పార్టీలను ఢిల్లీకి తీసుకొని పోవాలని ముఖ్యమంత్రి ని సిపిఎం పార్టీగా కోరుతున్నాం.అదే విదంగా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజలు అందరు సింగరేణి పరిరక్షణ కై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎంగా విజ్ఞప్తి చేస్తున్నాం. చుక్క రాములు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ. సింగరేణి ఉంది. కాబట్టి మన బిడ్డలందరికి ఉద్యోగాలు ఉన్నాయి. అదే సింగరేణి లేకపోతే మన బిడ్డలు ఉపాధి కోసం దుబాయ్, ముంబయి వెళ్ళల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.దేశంలో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయినా తరవాత ఆధాని, అంబానీలు ప్రపంచంలో ధనవంతులుగా అయ్యారు. అంటే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎవరికోసం పని చేస్తుందో ఆలోచించాలి. నేషనల్ మనిటైజషన్ పేరుతో ప్రభుత్వ రంగా సంస్థలను లీజుకు 99 సం,, లు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సన్నద్ధం చేస్తుంది. సింగరేణిలో కార్మికుల సంఖ్య తగ్గుతు యంత్రాల సంఖ్య పెరుగుతుంది. సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం. అన్నారు ఎస్. వీరయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ.. సింగరేణి లేకపోతే గుడిసె వాసుల ఇంట్లో కరెంటు ఉండదు.ఈ కరెంటు ను రాబోయే రోజుల్లో ప్రభుత్వం అమ్ముతో కొనుకోనే పరిస్థితిలో గుడిసె వాసులు ఉన్నారా...? బొగ్గు బావులను ప్రైవేట్ లో రావడానికి, విదేశీ కంపెనీ అప్పచెప్పడానికి బీజేపీ చట్టం చేసింది.ఈ చట్టం ద్వారా బొగ్గు బావులను పొందాలంటే వేలం పాటలో పాల్గొనాలని బీజేపీ చట్టం చేసింది.తెలంగాణలో ఉన్న బొగ్గు బావులన్నీ కూడా ప్రభుత్వం పరంలో ఉండాలి.సింగరేణికె ఇవ్వాలి.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడే రెండు సింగరేణి బ్లాకులను ప్రైవేట్ పరం చేసింది. అందుకే ప్రజలు బిఆర్ఎస్ ను ఓడించారు.ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి.ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అలోచించి వెంటనే సింగరేణిని ప్రైవేటికరణ చెయ్యమని తీర్మానం చేయాలి. అన్నారు పైళ్ల ఆశయ్య, భూపాల్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ..

తెలంగాణకు హక్కుగా ఉన్న సింగరేణిని ప్రైవేటికరణ చేస్తే ఊరుకోం. ఓపెన్ కాస్ట్ లతో మంచిర్యాల జిల్లా మొత్తం బొందల గడ్డగా మారుతుంది.పశువులకు సరియైన గడ్డి కూడా దొరకడం లేదు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టలకు ఏవిదంగా పోరాటం చేసి సాధించుకున్నామో అదే విదంగా మనం పోరాటం చేయాలని ప్రజానీకాని సిపిఎంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మంద నరసింహారావు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి , సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి, కె.రాజన్న కొమురం భీం సిపిఎం జిల్లా కార్యదర్శి, దాసరి రాజేశ్వరి,గుమస ప్రకాష్, ఎర్రమపున్నం , కనికారపు అశోక్ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, దుంపల రంజిత్ కుమార్ , దూలం శ్రీనివాస్,బోడెం కి చందు, దాగం రాజారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు , అబ్బోజు రమణ సిపిఎం బెల్లంపల్లి మండలం కార్యదర్శి , గుమస అశోక్ సిపిఎం , చల్లూరి దేవదాస్ , దాగం శ్రీకాంత్, సాంబార్ వెంకటస్వామి , అల్లి రాజేందర్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ మందమరి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ,గుల్ల బాలాజీ సింగరేణి కాలరీస్ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు, కస్తూరి చెంద్రశేఖర్, శ్రీనివాస్, రాజేందర్, ముంజం శ్రీనివాస్, ముంజం ఆనంద్ కుమార్,దినకర్ కొమురం భీం సిపిఎం నాయకులు మరియు మహేష్, మోహన్,ప్రేమ్ కుమార్, జిల్లాలోని ఆయా మండలాల సిపిఎం సభ్యులు పాల్గొన్నారు.

## విజయవంతమైన టీజీపీఏ జిల్లా కమిటీ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



ఖమ్మం జిల్లా కేంద్రంలో డా బి ఆర్ అంబేద్కర్ భవనంలో తెలంగాణా గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ టీ జీ పీ ఏ జిల్లా మరియు మండల కమిటీ సమావేశం నిర్వహించినారు.ఖమ్మం జిల్లా లో అన్ని మండలాల టి జి పి ఏ కమిటీలను ఆగస్టు నెలమొదటీ వారము లోపల పూర్తి చేయాలనీ ఇప్పటికే పూర్తి చేసుకున్న కమిటీలు వారి మండలాల పరిధిలో గురుకులాల్లో వున్న సమస్యల మీద దృష్టి సారించాలని అలాగే ఆయా మండలాల పరిధి వున్న జిల్లా కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అనుకున్న సమయానికి కమిటీలు పూర్తి చెసెవిదంగా భాద్యత తిసుకొవాలని జిల్లా లో అన్నీ గురుకులాలకు ఆగస్టు నెల రెండవ శనివారం పేరెంట్స్ కమిటీలు వేసే అవకాశం వుంది కనుక మన పేరెంట్స్ నుండి భాద్యత కలిగిన వారిని చూసి యెన్నుకునెలా చూడాలని తెలియ జెసినారు. గురుకులాలకు పేరెంట్స్ కమిటీలు ప్రాణ వాయువు లాంటి వని ఏ గురుకులాల్లో పేరెంట్స్ కమిటీలు పటిష్టం గా వుంటాయొ భాద్యతగా వుంటాయొ ఆ గురుకులాలు సమస్యలకు దూరంగా వుంటుంది అని ఆవిదంగా పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ప్రతి గురుకులం లో పిల్లలకు నాన్యమైన విద్య వైద్యం పౌస్తికాహారమ్ పరిశుభ్రమైన పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణం వుండేలా చూసుకోవాలి అనివర్షాకాలంసీజనల్ వ్యాదులు ప్రబల కుండ పరిసరాలు పరిశుభ్రంగా వుండేలా చూసుకోవాలి.అని యెక్కడైనా సమస్యలు వచ్చి నష్టం జరిగిన తరువాత తరువాత స్పందించే కంటే రాకుడా ముందె జాగ్రత్త గా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పొట్టపింజర చిట్టి బాబూ వీర స్వామి వరకాల. విజయ కుమారి జిల్లా టీ జీ పీ ఏ కమిటీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజు , పొతుల సుదర్శన్ జిల్లా టీ జీ పీ ఏ కమిటీ జాయింట్ సెక్రెటరీ లు చప్పిడి అనూష వెంకట్రావు , లక్ష్మి ప్రసన్న టీ జీ పీ ఏ ఖమ్మం జిల్లా కమిటీ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి అనిల్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు సురబి మధు , చందూ , వర్మ , చప్పడి వెంకట్రావు , కోటేశ్వరరావు , బానోతు సైదులు , వెంకట్ , మిమిక్రీ సుధాకర్ , గారులు మరియు అన్నీ మండల కమిటీ ల అద్యక్ష కార్యదర్శులు బాబురావు రవి దర్శి కిరణ్ వెంకట్ కమిటీ సభ్యులు మరియు పేరెంట్స్ పాల్గొన్నారు..

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో కి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జి, జగదీశ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ ల సంక్షేమ సంఘం, ఫోటో టెక్ సంయుక్తంగా నిర్వహించిన ఎల్బీనగర్లో కేబీఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన ఫోటో ట్రేడ్ ఎక్స్పోజింగ్ ముఖ్యఅతిథిగా హాజరై ఇలాంటి ఎక్స్పో తెలంగాణ రాష్ట్రంలో జరగడం చాలా అద్భుతం ఎప్పటికప్పుడు టెక్నాలజీ పెరుగుతున్నందువలన ఇలాంటి ఇలాంటి ఎక్స్పోలో వినియోగించుకోవాలని స్టాల్స్ సందర్శించారు. మంచి కెమెరాలు ఆల్బమ్స్ అన్ని రకాల కర్మ కెమెరాలకు సంబంధించిన వస్తువు ఒకే వేదికల దొరకడం చాలా అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో %జ%3 న్యూస్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా , రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మునగాల శైలేందర్, వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కుట్లలాలు నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, ఫోటో టెక్ సీఈవో అభిమన్యు రెడ్డి, భూపాల్ కుమార్, ఓం ప్రకాష్ జూలూరు మధు, ఫోటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మహిళల భద్రత రక్షణకి షీ టీమ్స్ తో మరింత భరోసా

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,....... వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక




మహిళలు,విద్యార్థినులు ఆపద సమయంలో జిల్లా షీ టీమ్ నెంబర్ 63039 23211 ద్వారా పిర్యాదు చేయవచ్చు. ఈ రోజు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఆదేశాల మేరకు ఈరోజు అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో గల జూరాల డ్యాం వద్ద షీ టీమ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జూరాల వద్ద గల పర్యాటకులకు విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 63039 23211 వాట్సప్ ద్వారా కూడా పిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. సైబర్ నేరాలపై మోసపోయిన వ్యక్తులు 1930 కు ఫిర్యాదు చేయాలి అని చెప్పారు జిల్లా పరిధిలో పాఠశాలలు కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్,ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీ టీం ఫోన్ నెంబర్ 63039 23211 కి కాల్ చేసిన కాని, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొదలని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో షీ టీం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, అమరచింత పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాములు షీ టీం కానిస్టేబుల్ కృష్ణయ్య జూరాల డాం వద్ద గల ప్రజలు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, నిత్యవసర ధరలు తగ్గించాలి

ఐఎన్టీయూసీ అధ్యక్షులు మహబూబ్ అలీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- డీజిల్ పెట్రోల్ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని ఐఎన్టియుసి తాలుక అధ్యక్షులు మహబూబ్ అలీ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితికి దిగజార్చిన ఘనత బిజెపి దక్కిందన్నారు. పార్లమెంటు సమావేశం లో ధరలు తగ్గిస్తూ బిల్లు ఆమోదపరచాలన్నారు. మధ్యతరగతి కుటుంబాలు సాలిసాలని సంపాదన రోజు కూలికి వెళితే రూ.300, రూ.500 మాత్రమే ఇస్తున్నారు. ఇవ్వాళ కూరగాయలు ధరలు , పప్పు, నూనె , చింతపండు కొనలేని పరిస్థితి ఉంది అన్నారు. ఆర్థిక పరిస్థితుల సమస్యల కారణంగా సామాన్య కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కుటుంబాలు రోడ్డున పడుతున్నవి, భార్య భర్తల మధ్య గొడవలు ఏర్పడుతున్నాయన్నారు. రేషన్ దుకాణాలలో బియ్యంతో పాటు కందిపప్పు, మంచినూనె, పసుపు, గోధుమలు, గోధుమపిండి, చింతపండు, మొదలగు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఐఎన్టీయూసీ మహబూబ్ ఆలీ డిమాండ్ చేశారు.



## వినూత్న ఆవిష్కరణలపై యువత దృష్టి సారించాలి

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక

ఉన్నత చదువులు అభ్యసించి ప్రయోగాత్మక ఆలోచనలు కలిగిన యువకులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించడ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు పంటలకు, చీడపీడల నివారణ కోసం రసాయనాలను పిచికారి చేసే సమయంలో రైతుల శరీర రక్షణ కోసం సేఫియో గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన శాస్త్రవేత్తలు వేముల ప్రవీణ్, ఓం ప్రకాష్ లు వినూత్నంగా తయారుచేసిన ప్రత్యేక వస్త్రం గురించి ఎమ్మెల్యే కి వివరించారు సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారు ఆయనతో కలిసి మాట్లాడారు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ కంపెనీ తరపున ఒక ప్రత్యేక వస్త్రాన్ని తయారు చేస్తున్నామని అందుకు తమ సహకారం కావాలని వారు ఎమ్మెల్యే ని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు ప్రజలకు ఉపయోగపడే వినూత్న ఆవిష్కరణలపై మీలాంటి యువత దృష్టి సారించి అధునాతన వ్యవసాయాన్ని పెంపొందించేందుకు సహకరించాలని నూతన వస్త్రాన్ని తయారుచేసిన వారిని ఆయన అభినందించారు



## చిత్ర పటాలకు నివాళులు అర్పించిన పోరెడ్డి మల్లారెడ్డి



లింగాలఘణపురంబీమండలంలోని వడ్డిచెర్ల గ్రామానికి చెందిన కానుగంటి మరయ్య కుమారుల 1వర్ధంతి కార్యక్రమం సోమవారం ఉండగా పోరెడ్డి మల్లారెడ్డి పాల్గొని చిత్ర పటాలకు నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కోతి రాములు,యూత్ అధ్యక్షులు కానుగంటి సందీప్,సీనియర్ నాయకులు జోగు పరశురాములు,కానుగంటి కిష్టయ్య,బొత్తకింది కృష్ణయ్య,పసునూరి ఉపేందర్, జోగు ఎల్లయ్య,కానుగంటి నర్సయ్య, గండి వెంకటయ్య, కానుగంటి ప్రభు కిరణ్, గండి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత నమోదు మారో వారం పొడిగింపు

ప్రజా గొంతుక జులై 29 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



జనసేన క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం మరో వారం రోజులు పొడిగించినట్లు నియోజకవర్గ నాయకులు ఇనుకుర్తి రాము తెలిపారు.తీవ్ర వర్షాలు,సాంకేతిక సమస్యలు ఇబ్బందులు పెట్టాయని సభ్యత్వ నమోదు సమయం పెంచాలని రాష్ట్ర వ్యాప్తంగా జనసేన నాయకులు,వాలంటీర్లు అభ్యర్థనలు చెయ్యడంతో పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ మరోవారం సభ్యత్వ నమోదు సమయం పెంచినట్లు తెలిపారు.సోమవారం పార్టీ నాయకులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగుబాబు టెలికాన్ఫరెన్స్ ద్వారా విషయం తేలియజేశారు.సభ్యత నమోదు చేయించుకోవాలి అనుకునే వారు నియోజకవర్గంలో ఎక్కడినుంచైనా వాట్సాప్ ద్వారా కావల్సిన వివరాలు పంపితే సభ్యత్వం చెయ్యబడుతుందని తెలిపారు.ఇందుకోసం 7989197559 నంబర్ ను సంప్రదించాలని నియోజకవర్గ నాయకులు ఇనుకుర్తి రాము కోరారు.

## జూలై 30 న రైతు రుణమాఫీ రెండవ విడత విడుదల...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :



రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 11 గంటల 45 నిమిషాలకు విడుదల చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 30న ఉదయం 11 గంటల 45 నిమిషాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని, రైతులకు లక్షా 50 వేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకార శాఖ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులు రైతులు , ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## సింగరేణి సి ఎండి బలరాం నాయక్ జన్మదిన సందర్భంగా ఏకలవ్య ఆశ్రమంలో అన్న దానం

సింగరేణి విశ్రాంతి కార్మిక సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటినారు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల





పట్టణంలో సోమవారం ఏకలవ్య ఆశ్రమంలో సింగరేణి సి ఎండి బలరాం నాయక్ జన్మదిన వేడుకలు సింగరేణి విశ్రాంతి కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం మొక్కలు నాటి పిల్లలకు అన్నదానం చేసినారు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పాటుపడుతున్న, సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న, నిరుద్యోగ సమస్య పరిష్కారించాలని,విశ్రాంత కార్మికులకు పెన్షన్ పెంపుదలకు కృషి చేయాలని,మారు పేర్లు సరి చేయాలని,35 సంవత్సరములు పనిచేసిన సొంత ఇల్లు లేని విశ్రాంతి కార్మికులకు ఖాళీగా ఉన్న కంపెనీ క్వాటర్స్ ను ఉచితంగా కేటాయించాలని, జన్మదినం సందర్భంగా సి%ఎ%ఎండి ని విశ్రాంత కార్మిక సంఘం నాయకులు కోరినారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న బలరాం నాయక్ జన్మదిన సందర్భంగా కాలేజీ రోడ్డులోని ఏకలవ్య ఆశ్రమంలో 50 మందికి అన్నదాన కార్యక్రమం సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. అదేవిధంగా బలరాం నాయక్ జన్మదినం సందర్భంగా ఏకలవ్య ఆశ్రమంలో 50 మొక్కలను నాటడం జరిగినది.ఈ సందర్భంగా పలువురు విశ్రాంత కార్మిక సంఘం నాయకులు బలరాం నాయక్ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో విశ్రాంత కార్మిక సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, కార్యదర్శిలు, బి కృష్ణ, పి రామ్ రెడ్డి ఏ లచ్చన్న మరియు సామాజిక సేవ నిర్వాహకులు మాటేటి శ్రీనివాస్ కొండు నరసింహారావు సుభాష్ రెడ్డి ఆశ్రమ నిర్వాహకులు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## కాసిపేట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను (210500) రెండు లక్షల పది వేల ఐదు వందల రూపాయలు అందజేసినారు అనంతరం రత్నం ప్రదీప్ మాట్లాడుతు పేద ప్రజలకు ఎలాంటి కష్టం రాకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం ఫండ్ రూపంలో పేద ప్రజలను ఆదుకుంటుందని ఎమ్మెల్యే వినోద్ పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్నారని కాసిపేట మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్తారని పేర్కొన్నారుఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## పేదల కుటుంబాలకు అండగా ...



గోపాల్పేట్:- మండల కేంద్రంలో మృతి చెందిన పేద కుటుంబాలకు ఓ వ్యక్తి అండగా నిలుస్తున్నాడు. మండలానికి చెందిన కర్రోల్ల స్వప్న భాస్కర్ మృతి చెందిన పేద కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాడు. గోపాల్పేట మండల కేంద్రంలో దాసరి బుచ్చన్న శాంతినగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం చనిపోవడం జరిగింది కర్రెల్ల స్వప్న భాస్కర్ తక్షణమే మృతుని కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడమైనది. బాధిత కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బాలరాజు గారు మరియు ఎద్దుల గోపాల్ మన్యం నాయక్ మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ కేతమ్మ కాశీనాథ్ గుంగ్రాతి రాజేష్ గౌడ్ మదరు రత్నయ్య మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి యువకుడు మృతి

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//



జనగామ జిల్లా నర్మేట మండలం హన్మ%శీ%తాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో తేట్టకుంట తండా నివసించే భూక్య భాస్కర్ వయస్సు 37 తన వ్యవసాయ బావి వద్ద పొలానికిగడ్డి మందు పిచికారి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు సర్వీస్ వైరు మెడకు తగిలి మరణించడం జరిగింది మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ప్రమాదంతో తండాలో విషాదం చోటుచేసుకుంది. శవాన్ని పంచినామా చేయడానికి జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు నర్మెట్ట ఎస్సై నగేష్ తెలిపారు.

## ఓ ఇంట్లో చోరీ



రేవెల్లి:- మండలంలోని శానా పెల్లి గ్రామంలో ఓ ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్సై రాము తెలిపారు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి మండలంలోని శానపల్లి గ్రామానికి చెందిన కురువ బాదనమ్మ భర్త ఈశ్వరయ్య సానా పెల్లి గ్రామంలో నివాసం ఉంటున్నారు. వారు ఉంటున్నా నివాసం ఈ వర్షాలకు ఒకపక్క గోడ కూలింది. ఏ సమయంలోనైనా ఇంటి కప్పు పడొచ్చని వాళ్ళ బంధువుల ఇంట్లో నిద్రిస్తున్నారు. ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి బీరువాను పగలగొట్టి 80 వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లినట్లు గ్రహించారు దీంతో బాధితురాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసుకొని ఎస్సై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో తప్పకుండా బిజెపి గెలవాలి



మాజీ జెడ్పిచైర్మన్ లోకనాథ్ రెడ్డి ......
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక

వనపర్తి జిల్లా రేవల్లి మండలం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడమైనది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు హాజరై దిశ నిర్దేశం చేశారు వారితోపాటు లోకనాథ్ రెడ్డి మాజీ జెడ్పి చైర్పన్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవల్లిలో అత్యధికంగా సర్పంచ్లు ఎంపీటీసీలు గెలవాలని ఎంపీపీ జడ్పిటిసి గెలవాలని సూచించారు మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అత్యధిక ఓట్లు సాధించింది కాబట్టి అందరం సమిష్టిగా కష్టపడి గ్రామ సర్పంచులను గెలిపించుకుంటే నీతివంతమైన పరిపాలన గ్రామల అభివృద్ధి చేయడంలో తెలియజేశారు గ్రామాల అభివృద్ధి జరిగిందంటే నరేంద్ర మోడీ యొక్క నిధులు 15 ఫైనాన్స్ కింద సీసీ రోడ్లు, డ్రైన్లు,లైట్లు మరియు వైకుంఠధామాలు రైతు వేదిక నిర్మాణం ఉపాధి హామీ పథకం అనేకరముగాను సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగింది కాబట్టి తప్పకుండా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో తప్పకుండా బిజెపి సర్పంచులను ఎంపీటీసీను గెలిపించుకోవాలని సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు మేకల కృష్ణయ్య తిరుపతి నాయక్ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు రాకాసి అరవింద్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు గోపాల్పేట్ పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి బిజెపి మండల అధ్యక్షులు మండల ఉపాధ్యక్షులు మల్లేష్ రాము మోర్చా మండల అధ్యక్షుడు జమ్ములు మండల కార్యదర్శి కరుణాకర్ బ్రహ్మం బీజేవైఎం కార్యదర్శి తిరుపతయ్య కిరణ్ బూత్ అధ్యక్షుడు కేశంపేట తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ జులై 29 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన అనారోగ్యంతో మరణించిన పోలేపల్లి నర్సయ్య కుటుంబ సభ్యులకు తన తల్లిదండ్రులు కీ శే%శ్రీశ్రీ% పైళ్ళ సత్యనారాయణ రెడ్డి-రమణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు పైళ్ళ వెంకట్ రెడ్డి-శాలిని దంపతులు 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ,నాయకులు చెరకు శివయ్య,పాల సంఘం చైర్మన్ తుమ్మల సత్యనారాయణరెడ్డి,వరకాంతం రాజేందర్ రెడ్డి, మాజీసర్పంచ్ పోలేపల్లి స్వామి,ఈతాప రాములు,పగిడిమర్రి దాశరథ,మంచోజు పరిపూర్ణ చారి,ఇంజమూరి రమేష్,%వీణ% జహంగీర్,పోలేపల్లి నర్సింహా,ఈతాప మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## సబ్బాని ఇంటికి సమస్యల పరిష్కారం కోసం బారులు తీరిన ప్రజలు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో జెన్ ఫ్యాక్ట్ ఉపాధ్యక్షులు సబ్బాని వెంకట్ స్వగ్రామమైన సిర్సపల్లి వచ్చారని సమాచారం మేరకు వివిధ గ్రామాల నుండి ప్రజలు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంచిర్యాల, బెల్లంపల్లి ,గోదావరిఖని, కరీంనగర్ జిల్లాల నుండి భారీ ఎత్తున ప్రజలు వచ్చారు. వారి యొక్క సమస్యలను తెలుసుకున్న సబ్బాని వెంకట్ నేనున్నానని వారికి భరోసా కల్పించి, నా వంతుగా పూర్తి సహాయ సహకారాలు మీకు మీ కుటుంబానికి అందిస్తానని హామీ ఇచ్చి తక్షణమే పరిష్కారం అయ్యే పిల్లల చదువులకు సంబంధించిన ఆర్థికపరమైన విషయాలను విద్య సంస్థల యజమానులతో మాట్లాడి పరిష్కారం చేశారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉపాధి లేక ఉద్యోగాలు రాక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నామని తెలుపగా తక్షణమే మీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ అనేకమంది చదువుకున్న పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, ఆస్పత్రుల్లో చేరి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అనేకమంది మాలాంటి పేద ప్రజలకు సబ్బాని వెంకట్ ఆస్పత్రుల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేకుండా నిస్వార్థంగా మాకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు మా కుటుంబాలు ఆయనకు రుణపడి ఉంటాయని తెలిపారు.

# నాగార్జునసాగర్-శ్రీశైలం అభయారణ్యంలో పెరుగుతున్న పులుల సంఖ్య.. ఆసక్తికర వివరాలు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రపంచంలో పులి మనుగడ ప్రమాదపు అంచుల్లో నిలుస్తోంది. గాంభీర్యం, రాజసంకు ప్రతీకగా నిలిచే పులి జాతిని రక్షించుకునేందుకు భారత ప్రభుత్వం గత 50 ఏళ్లకు పైగా ప్రాజెక్ట్ టైగర్‌ను చేపడుతోంది. ఈ ప్రాజెక్టు సత్ఫలితాలు ఇస్తున్నా.. పులుల మరణాలు కూడా ఎక్కువ సంఖ్యలోనే ఉండటం జంతుప్రియులు, పర్యావరణవేత్తలను ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా సోమవారం అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. పులుల సంరక్షణపై పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. తెలంగాణలో పులుల కోసం అమ్రాబాద్, కవ్వాల్ అభయారణ్యాలు ఉన్నాయి. అటు ఏపీలో నాగార్జునసాగర్-శ్రీశైలం అభయారణ్యం దేశంలో అతిపెద్ద టైగర్ రిజర్వ్ ఫారెస్టలలో ఒకటిగా పేరుగాంచింది. ఈ అభయారణ్యంలో ప్రస్తుతం 72 పులులు ఉండవచ్చని అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు. నాగార్జునసాగర్-శ్రీశైలం అభయారణ్యంలో పులుల సంరక్షణ కోసం పల్నాడు జిల్లా అటవీ శాఖాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పులుల సంఖ్య పెంచడంపై ఎప్పటి నుండో కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించారు. దీని ఫలితంగా గత కొంతకాలంగా నల్లమల అటవీ ప్రాంతంలో పులల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. నల్లమల అటవీ ప్రాంతంలో నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ 3568 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఎన్‌ఎస్టిఆర్ పరిధిలో పల్నాడు జిల్లాలో ఈ మధ్య కాలంలో పులులు తరచు కనిపిస్తున్నాయి. దీంతో అటవీ శాఖాధికారులు వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. పులల సంఖ్యను కచ్చితంగా గుర్తించేందుకు వాటి కదలికలు తెలుసుకునేందుకు ఇన్ ఫ్రారెడ్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో కేవలం ఫగ్ మార్క్ ల ద్వారానే వీటిని గణించేవారు. అయితే ఇన్ ఫ్రారెడ్ కెమెరాల ద్వారా కచ్చితంగా వీటి సంఖ్యను తెలుసుకునే అవకాశం ఉండటంతో వీటినే ఇప్పుడు ఉపయోగిస్తున్నారు. పులిని గుర్తించి వాటికి ప్రత్యేక ఐడీని ఇస్తున్నారు. పల్నాడు జిల్లా పరిధిలోని మూడు బేస్ క్యాంపులను ఏర్పాటు చేశారు. మాచర్ల, వినుకొండ, పిడుగురాళ్లలోని బేస్ క్యాంపుల్లో ఐదుగురు సిబ్బంది ఉంటారు. వీరు ప్రతిరోజూ పది నుండి పదిహేను కిలోమీటర్ల దూరం ప్రయాణించి అక్కడ వన్యప్రాణుల సంచారాన్ని గుర్తిస్తారు. వీటితో పాటు విజయపురి సౌత్ రేంజ్ అటవీ ప్రాంత పరిధిలోకి వచ్చే శిరిగిరి పాడు, బటుకులపాయ, వరికపూడిశెల, పసువలు రేవు బీట్లలో నిరంతరం పులి సంచారం ఉన్నట్లు గుర్తించారు. ఇవే కాకుండా లోయపల్లి, కాకిరాల, బొల్లాపల్లి, అడిగొప్పల, వెల్దుర్తి బీట్లలో కూడా పులులు సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు చెబుతున్నారు. విజయపురి సౌత్ అటవీ రేంజ్ లో ఐదు పులులున్నట్లు గుర్తించారు. పులుల సంఖ్య పెరగడంతో వాటి సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వేటగాళ్ల బారి నుండి వీటిని కాపాడేందుకు యాంటీ పోచింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేశారు. ప్రతి స్క్వాడ్ లో గిరిజనులను సభ్యులుగా ఉంచి వారి సాయంతో నలమల అటవీ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఎవరైనా ఉచ్చులు, విద్యుత్ వైర్లు ఏర్పాటు చేస్తే వాటిని తొలగిస్తున్నారు. మరోవైపు నీటి కొరత రాకుండా సాసర్ పిట్ లను ఏర్పాటు చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో పులుల పాత్ర గణనీయంగా ఉన్నట్లు మన్ననూరు డిప్యూటీ రేంజర్ రవికుమార్ తెలిపారు. పులుల సంఖ్య పెరిగితే ఆ ప్రాంతంలో ఇతర వన్య ప్రాణుల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. జింకలు వంటి వాటిని వేటాడటంతో వాటి సంఖ్య పెరగకుండా పర్యవరణ సమతుల్యత ఉంటుందన్నారు. పులులకు వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.



**మాజీ మంత్రి కీ.శే శ్రీ ముఖేష్ గౌడ్ 5వ వర్ధంతి సందర్భంగా నాంపల్లి ఎక్సీబిషన్ గ్రౌండ్స్ లో సంస్మరణ సభలో పాల్గొని, చిత్రపటానికి కాంగ్రేస్ సేవదళ్ సూర్యపేట్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతాల రెడ్డి నివాళులర్పించారు.**



రేవల్లి:- మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడమైనది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు హాజరై దిశ నిర్దేశం చేశారు వారితోపాటు లోకనాథ్ రెడ్డి మాజీ జెడ్పి చైర్మన్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవల్లిలో అత్యధికంగా సర్పంచ్లు ఎంపీటీసీలు గెలవాలని ఎంపీపీ జడ్పిటిసి గెలవాలని సూచించారు మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అత్యధిక ఓట్లు సాధించింది కాబట్టి అందరం సమిష్టిగా కష్టపడి గ్రామ సర్పంచులను గెలిపించుకుంటే నీతివంతమైన పరిపాలన గ్రామల అభివృద్ధి చేయడంలో తెలియజేశారు గ్రామాల అభివృద్ధి జరిగిందంటే నరేంద్ర మోడీ గారి యొక్క నిధులు 15 ఫైనాన్స్ కింద సీసీ రోడ్లు, డ్రైన్లు,లైట్లు మరియు వైకుంఠధామాలు రైతు వేదిక నిర్మాణం ఉపాధి హామీ పథకం అనేకరముగాను సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగింది కాబట్టి తప్పకుండా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో తప్పకుండా బిజెపి సర్పంచులను ఎంపీటీసీను గెలిపించుకోవాలని సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు మేకల కృష్ణయ్య తిరుపతి నాయక్ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు రాకాసి అరవింద్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు గోపాల్పేట్ పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి బిజెపి మండల అధ్యక్షులు మండల ఉపాధ్యక్షులు మల్లేష్ రాము మోర్చా మండల అధ్యక్షుడు జమ్ములు మండల కార్యదర్శి కరుణాకర్ బ్రహ్మం బీజేవైఎం కార్యదర్శి తిరుపతయ్య కిరణ్ బూత్ అధ్యక్షుడు కేశంపేట తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

## దివ్యాంగుల సంక్షేమం కొరకు, మీ సేవలో సదరం స్లాట్ బుక్ చేసుకునే అవకాశాన్ని ఉపయోగించుకోండి.



ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్,ములుగు.

ములుగు జులై 29: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కొరకు మీసేవ లో ప్రతిరోజు సదరం స్లాట్ బుక్ చేసుకునే అవకాశము కల్పించినదని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక నుండి కొత్త ఫ్రెష్ సదరం స్లాట్ బుకింగ్ అనేది నిరంతర ప్రక్రియగా ఉంటుందన్నారు. ఎవరైనా ఎపుడైనా స్లాట్ బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. సదరం రేనువల్ మాత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాతే స్లాట్ బుక్ అవుతుందని తెలిపారు. బుక్ చేసుకోగానే స్లాట్ ఉన్నచో, స్లాట్ క్యాంపు తేది, వెన్యూ చూపెడుతుందన్నారు. స్లాట్ లేనిచో రిజర్వు లో ఉంటుందని, ఎపుడైతే స్లాట్ షెడ్యూల్ ఇస్తారో, వారికి ఆటోమేటిక్ గా స్లాట్ అలాట్మెంట్ జరుగుతుందని తెలిపారు. స్లాట్ బుక్ కాగానే, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు డిపార్ట్ మెంట్ ద్వారా, ఎస్ ఎం ఎస్ పంపడం జరుగుతుందని, అందులో క్యాంపు, స్లాట్ వివరాలు వారికి తెలియజేయ బడుతుందని తెలిపారు. మీసేవ ఆపరేటర్లు / వి.ఎల్. ఈ లు అందరూ, సిటిజన్ యొక్క మొబైల్ నంబర్‌ను జాగ్రత్తగా, వెరిఫై చేసి నమోదు చేయవలెనని సుంచించారు. ఎడిట్ ఆప్షన్ కూడా క్యాంపు లాగిన్ నుండి తీసి వేయటం జరిగినదని, అన్ని వివరాలు స్పెలింగ్ మిస్టెక్ లేకుండా ఎంట్రీ చేయగలరని, ఫోటో స్కాన్ కూడా మంచిగా చేసి అప్లోడ్ చేయగలరని కలెక్టర్ సూచించారు.

## దివ్యాంగుల సంక్షేమం కొరకు, మీ సేవలో సదరం స్లాట్ బుక్ చేసుకునే అవకాశాన్ని ఉపయోగించుకోండి.

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్,ములుగు.

ములుగు జులై 29: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కొరకు మీసేవ లో ప్రతిరోజు సదరం స్లాట్ బుక్ చేసుకునే అవకాశము కల్పించినదని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక నుండి కొత్త ఫ్రెష్ సదరం స్లాట్ బుకింగ్ అనేది నిరంతర ప్రక్రియగా ఉంటుందన్నారు. ఎవరైనా ఎపుడైనా స్లాట్ బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. సదరం రేనువల్ మాత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాతే స్లాట్ బుక్ అవుతుందని తెలిపారు. బుక్ చేసుకోగానే స్లాట్ ఉన్నచో, స్లాట్ క్యాంపు తేది, వెన్యూ చూపెడుతుందన్నారు. స్లాట్ లేనిచో రిజర్వు లో ఉంటుందని, ఎపుడైతే స్లాట్ షెడ్యూల్ ఇస్తారో, వారికి ఆటోమేటిక్ గా స్లాట్ అలాట్మెంట్ జరుగుతుందని తెలిపారు. స్లాట్ బుక్ కాగానే, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు డిపార్ట్ మెంట్ ద్వారా, ఎస్ ఎం ఎస్ పంపడం జరుగుతుందని, అందులో క్యాంపు, స్లాట్ వివరాలు వారికి తెలియజేయ బడుతుందని తెలిపారు. మీసేవ ఆపరేటర్లు / వి.ఎల్. ఈ లు అందరూ, సిటిజన్ యొక్క మొబైల్ నంబర్‌ను జాగ్రత్తగా, వెరిఫై చేసి నమోదు చేయవలెనని సుంచించారు. ఎడిట్ ఆప్షన్ కూడా క్యాంపు లాగిన్ నుండి తీసి వేయటం జరిగినదని, అన్ని వివరాలు స్పెలింగ్ మిస్టెక్ లేకుండా ఎంట్రీ చేయగలరని, ఫోటో స్కాన్ కూడా మంచిగా చేసి అప్లోడ్ చేయగలరని కలెక్టర్ సూచించారు.

## ఎస్సీ సెల్ అధ్యక్షున్ని సన్మానించిన కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగానియమించబడినటువంటి ఘనగాని మహేందర్ ని జనగామ డిసిసికార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ మరియు నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ కలిసి శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ మరియు కొమ్మూరి ప్రతాపరెడ్డి హక్కున చేర్చుకుంటారని వారు కొనియాడడం జరిగింది అన్నారు. ఒక దళిత బిడ్డకు దక్కిన అరుదైన గౌరవంగా భావించారని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# యు ట్యూబ్ జర్నలిస్టులకు అక్రిడిషన్ కార్డు ఇవ్వాలి

### సోషల్ మీడియా జర్నలిస్ట్ వెల్ఫే ర్ సొసైటీ రాష్ట్ర అధ్య క్షులు చాంద్ పాషా......



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

హైదరాబాద్: సోషల్ మీడియా జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటీ స్థలము కనీస గౌరవ వేతనంతో పాటు ఒక ఎకరం వ్యవసాయ భూమి,అక్రిటేషన్ హెల్త్ కార్డులు కల్పించి కనీస వేతనం అమలు చేసి,సోషల్ మీడియా జర్నలిస్టులను ఆదుకోవాలని, జర్న లిస్టు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ చాంద్ భాషా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పత్రికలలో సోషల్ మీడియాలో యూట్యూబ్ ఛానల్లో విధులు నిర్వహణ చేస్తున్న జర్నలిస్టుల కుటుంబాలు,రోడ్డున పాలవుతున్నారని వారి జీవితాలకు గ్యారెంటీ లేకుండా పోతుందన్నారు. వార్తలే లక్ష్యంగా పనిచేస్తున్న యూట్యూబ్ ఛానల్ కు సోషల్ మీడియా విలేకరుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత బస్సు సౌకర్యం, హెల్త్ కార్డులు మంజూరు చేసి అండగా నిలవాలని, ఒక ప్రకటనలో తెలిపారు.